REGD. NO. A. 40 విడి ప్రతి 0-3-0 శుక్రవారం 20-11-59

# జమీన్ రైతు

సంపుటి 31 ⁑ సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు : సంపాదకుడు :: నెల్లూరు శ్రీరామమూర్తి ⁑ సంచిక 47

# ఆంధ్ర ముఖ్యమంత్రిగా శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి

## సత్యనారాయణరాజు ప్రయత్నం: సంజీవరెడ్డిగారి విముఖత?

### అల్లూరువారికి తిరుగా రాష్ట్రంతో సంబంధంలేని అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శిత్వం?

## రాష్ట్రకాంగ్రెస్‌కు శ్రీ సంజీవయ్యచేత ఒప్పించుటకు తీవ్రకృషి

(మా హైదరాబాద్ విలేఖరి)

అగ్రనాయకులతో సంప్రతింపులకు ఢిల్లీకి పోయిన ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు మంగళవారం సాయంకాలం యిచ్చటకు చేరారు.

ఢిల్లీలో సోమవారం రాత్రి సంజీవరెడ్డిగారు ప్రధాని శ్రీ నెహ్రూతో విందారగించి, ఆంధ్రకు సంబంధించిన విషయాల్లో తనకు పూర్తి స్వేచ్ఛ వుంటుందనే హామీతో, కాంగ్రెస్ అధ్యక్షతను అంగీకరించినట్లు తెలుస్తున్నది. ఆ తర్వాతనే శ్రీమతి ఇందిరా గాంధి, పంతు, మొరార్జీ ప్రభృతులు సంజీవరెడ్డిగారి పేరును సూచిస్తూ నామినేషన్ పత్రం దాఖలు చేయడం జరిగిందట. కాంగ్రెస్ అధ్యక్షులుగా శ్రీ సంజీవరెడ్డిగారు ఏకగ్రీవంగా ఎన్నిక కాగలరనేది తథ్యం.



శ్రీ బ్రహ్మానందరెడ్డి

సంజీవరెడ్డిగారు కాంగ్రెస్ అధ్యక్షతను స్వీకరించే సందర్భంలో, ఆంధ్ర ముఖ్యమంత్రి ఎవరనే ప్రశ్న వుదయిస్తుంది. శ్రీ అల్లూరు సత్యనారాయణరాజుగారు యీ పదవిని ఆశిస్తున్నారని అంటున్నారు. తాను రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షతను స్వీకరించబోవడం లేదని శ్రీ సత్యనారాయణరాజుగారు పాలకొల్లులో ప్రకటించడం దీనిని ధృవపరుస్తున్నది. కాని ముఖ్యమంత్రిగా శ్రీ సత్యనారాయణరాజుగారి అభ్యర్థిత్వంపట్ల శ్రీ సంజీవరెడ్డిగారు సుముఖులుగా వున్నట్లులేదు. ఈ పదవికి ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారిని నిర్ణయించడం ఖాయమని చెప్తున్నారు.

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షతను స్వీకరించవలసిందిగా అందరూ మంత్రి సంజీవయ్యగారిని బలవంతపెడుతున్నట్లు తెలుస్తున్నది. ముఖ్యమంత్రిత్వం విషయంలో బేరసారాలు సాగించుటకు కాబోలు, శ్రీ సత్యనారాయణరాజుగారు దీనిని నిరాకరించారట. సత్యనారాయణరాజుగారి యీ వైఖరి సంజీవరెడ్డిగారి అనుచరులలో తీవ్రవ్యతిరేకభావాన్ని కల్గించినట్లున్నది. రాజుగారిని బలహీనపరచడం అవసరమనే సూచనకూడా సంజీవరెడ్డిగారి అనుచరులనుండి వచ్చినట్లు చెప్పుకుంటున్నారు. కాని పరిస్థితులు బలాబలాల పరీక్ష వరకు పోవనే చెప్పవచ్చు.

శ్రీ సత్యనారాయణరాజుగారిని తిరుగా అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శిగా తీసుకోవడంద్వారా; వారిని రాష్ట్ర రాజకీయాలకు దూరంజేయాలనేది శ్రీ సంజీవరెడ్డిగారి ఆలోచనగా కనబడుతుంది.

రివిన్యూమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారికి ముఖ్యమంత్రి కావాలనే వుద్దేశ్యం లేకపోలేదు. వారు అప్పుడే ఆంధ్రశాసన సభ్యులను కదలించి చూస్తున్నట్లున్నది. కాని వారి ప్రయత్నం కొనసాగకపోవచ్చు.

---

## భావ తరంగాలు

**** మా రాజకీయ పరిశీలకుడు ****

## కాంగ్రెస్ అధ్యక్షులుగా శ్రీ సంజీవరెడ్డి



శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు కావడం ఖాయమై పోయింది. ముఖ్యమంత్రిత్వాన్ని వదలుకొని అధ్యక్షతను స్వీకరించుటకు ఢిల్లీలో సమ్మతి తెలిపివచ్చారు. శ్రీమతి ఇందిరాగాంధి, పంత్, మొరార్జీదేశాయ్ ప్రభృతి అగ్రనాయకులు సంజీవరెడ్డిగారి పేరును ప్రతిపాదిస్తూ నామినేషన్ పత్రంగూడా దాఖలు చేశారు. 25 తేదిలోగా మరొక నామినేషన్ లేకుంటే, సంజీవరెడ్డిగారి ఎన్నిక ఏకగ్రీవంగా జరుగుతుంది. ఇంకొక నామినేషన్ వుండదనే యిప్పటివరకు అనుకుంటున్నారు.

కాని ఉత్తరదేశీయులలో, ముఖ్యంగా కాంగ్రెస్‌లోని నాయకశ్రేణుల (జింజర్ గ్రూప్) లో సంజీవరెడ్డిగారి అభ్యర్థిత్వం పట్ల అంత సుముఖమైన భావంవున్నట్లు కనిపించడంలేదు. ముఖ్యమంత్రిత్వాన్ని త్యాగం చేయడంతప్ప, సంజీవరెడ్డిగారి అభ్యర్థిత్వంలో విశేషమేమీ లేదని వారి అభిప్రాయంగా కనబడుతుంది. అంతేగాదు, వారు యితర రాష్ట్రాలకు అపరిచితులని, అఖిలభారత నాయకత్వ స్థాయినింకా సమీపించనైనా లేదని ఒక బీహారు కాంగ్రెస్ నాయకుడు వ్యాఖ్యానించాడట.

అందువల్ల యీ వుత్తరదేశ కాంగ్రెస్ నాయకులందరూ కలసి సంజీవరెడ్డికి పోటీ పెట్టే ప్రయత్నంలోవున్నారు. వీరు అప్పుడే ప్రస్తుతం కాంగ్రెస్ కార్యదర్శిగావున్న శ్రీమతి సుచేతాకృపలానిని కలుసుకొని, ఆమె సమ్మతిని కోరినట్లుంది. కాని అగ్రనాయకుల అభిమతానికి భిన్నంగా వర్తించుకొనుటకు ఆమె అంగీకరించకపోవచ్చును. అయినా ఈ వర్గాల నాయకత్వం తమ ప్రయత్నాన్ని విరమించలేదు. శ్రీమతి సుచేత చాలకాలంగా అఖిల భారత రాజకీయాలలో ప్రముఖంగా వుంటూవున్న వ్యక్తి అని, అందరి గౌరవప్రపత్తులు చూరగొన్న వ్యక్తి అని, సమర్థత నిజాయితీగల వ్యక్తి అని వీరి అభిప్రాయం. ఆమె అయితే సంజీవరెడ్డికి బలమైన ప్రత్యర్థి కాగలుగుతుందనికూడా అభిప్రాయంట. కాని సుచేత

## వీరితో శ్రీమతి సుచేత పోటీ?

కృపలానీ పోటీకి సమ్మతించడం సాధ్యమయినంతవరకువుండదు. సమ్మతించినా కాంగ్రెస్ కార్యవర్గ సహాయసానుభూతి సహకారాలు ఆమెకువుండవనేదికూడా స్పష్టమైపోయింది. అందువల్ల ఒకవేళ పోటీఅంటూ వుండినా, సంజీవరెడ్డిగారి విజయం ఖాయం.

*

దేశ అవసరాలకు వుపకరించగలరనే అభిప్రాయం కలిగినప్పుడల్లా, రాష్ట్రాలలోని ముఖ్యులను కేంద్ర నాయకులు ఢిల్లీకి పిలుచుకుంటూనే వున్నారు. ఇదివరలో యీ విధంగా ఆరుమంది ముఖ్యమంత్రులు ఢిల్లీకి చేరుకొన్నారు.

—కొరవ 7-వ పేజీలో




# ●ఆత్మశక్తి ప్రబోధించి, జాగృతికలిగించి, నడివీధిలో వదిలేస్తే ఏమౌతుంది? కాన్పూరు గుణపాఠం
# ●నెహ్రూ పరిస్థితిననుసరించి పంథాను మార్చుకుంటాడు: దేశరక్షకుడాయన
# ●సిద్ధాంతానికి భంగంరాదు; స్వకార్యంసిద్ధిస్తుంది
# ●దేశంలో మూడు వుద్యమాలకు స్థానంవుంది!

కాన్పూరులో జరిగింది కొనువిప్పు కావలెను. బొంబయిలో జరిగిన నానావటి కేసులో ప్రజానమూహం ప్రదర్శించిన వైఖరికీ కాన్పూరులో జరిగినదానికీ సంబంధం లేదా? యోచించి చూడండి. కరియప్ప నేరుగా ఆయూబ్ ఖానుకు వ్రాసే సాహసానికి వాతావరణం యెక్కడినుంచి వచ్చిందో గమనించండి.

మన పార్టీలన్నీ కలిసి జనాన్ని పార్టీరాహిత్యం చేసినవి. నీరిలో ఎవర్ని నమ్ముకున్నా లాభం లేదనిపించింది. విద్యార్థికులు విసిగిపోయినారు. చైతన్యం వ్యాపిస్తున్నది. విద్యార్థికులు ఎవరైనా నడిపిస్తే క్రొత్తదోవన నడవడానికి జనం సిద్ధంగా వున్నారు.

యూనిఫారంమీద - మిలిటరీ హోదామీద జనానికి విశ్వాసం విపరీత మవుతున్నది; లోలోన నిరాశకు (రాజకీయంగా) లోనైన విద్యాధికుల బృందాలు మిలిటరీ నియంతృత్వాన్ని ఆహ్వానిస్తున్నవి.

పార్టీలలో నేతృత్వాలు వహించి, హతాశులై, చిత్తశుద్ధితో ఆలోచించే జనం చాలమంది అట్టి నియంతృత్వం తప్పదేమోనని అంటున్నారు.

కాన్పూరులో జరిగిన సంఘటనలకు ఎవరో కొందరు కుట్రదారులు కట్టగట్టుకుని చేసిన కార్యం కారణమని ఊహించి వారిని వెదకడానికి ధనవ్యయం చేయడం దండగా.

ఈ 'కుట్రదారులు' సర్వే, సర్వత్రా, లోలోన అనేకమంది అంతరాత్మలలో పని చేస్తున్నారు. అంతేగాని, వారొక పక్షంగా లేరు.

సర్కార్‌వారి ప్లానింగ్ నిర్మాతలు జాగ్రత్తపడవలసిన సమయమిది. ప్లానింగ్ మొదలైనది లగాయతు చైతన్యం, కోర్కెలు వ్యాయంగా విస్తరించినవి. వాటిని ప్రకటించినపుడు సరియైన సమాధానం రాకపోతే కాన్పూరు సంఘటనలలోకి ఆ జాగృతి దిగజారిపోతుంది.

దేశంలో యువకులు, యువతులు, దేశసౌభాగ్య సౌధ నిర్మాణంలో ఉత్సాహంగా కృషిచేయగల విధానం మన ప్లానింగ్ ద్వారా ఇంకా కలగలేదు. పక్షికంగా సర్కారును విరోధించ వలసినంత ఆవశ్యంగా పరిస్థితి లేదు. అటువంటప్పుడు జనం, చదువరులు ఏంచేస్తారు? ఏమీతోచక ఏదో ఒకటి చేస్తూవుంటారు.

ఆత్మశక్తిని ప్రబోధించి, జాగృతి కలిగించి, నడివీధిలో వదిలేస్తే, అట్లా వదిలివేయబడినవారు ఏమవుతారు? ఇదీ దేశాన్నెదిరించే ముఖ్య సమస్య. కాన్పూరు నేర్పే పాఠమిదే.

◆　◆　◆

ఒక్క వైనాగొడవతో ఒకదాని కొకటి మెలిపేసుకున్న సంఘటనలు ఎన్నో సంభవమైనవి. చేసుకున్నవారికి చేసుకున్నంత, మహాదేవ! సంఘటన (1) భారత కమ్యూనిస్టుపార్టీ ఆయోమయావస్థ (2) భారత విద్యార్థుల ఆగ్రహం (3) రూశ్చెవ్ చైనా తక్షంగా మాట్లాడినందుకు వారి సాంస్కృతిక ప్రదర్శనపై తిరస్కరణ (4) చైనాను నమ్మి నెహ్రూ మోసపోయినాడని తప్పిరులనిందా ప్రచారం (5) ఒకవిధంగా తాను మోసపోయినట్లు నెహ్రూ బహిరంగంగా అంగీకరించడం (6) పాకిస్థాన్ మైత్రి (7) ఐసెన్‌హోవర్ ఇండియా రాకడ ఇత్యాది.

నెహ్రూ దేశరక్షణకు ఇంకేమి చేస్తారని కోపంగా కొందరడుగుతున్నారు. నెహ్రూ విదేశాంగ నీతిని సమర్థించడమే తమ పాలసీగా పెట్టుకుంటామని కమ్యూనిస్టులంటున్నారు.

నన్నడుగుతే నెహ్రూ పరిస్థితిననుసరించి పంథా మార్చుకుంటాడు. దేశరక్షకుడాయన. పార్టీ నాయకుడైనా, పార్టీలకతీతుడు. సమయానికి దేశానికి శ్రేయస్సైన పంథానుసరించగలడు.

దేశాంతర ప్రవాసం చేసివచ్చిన మొరార్జీభాయి నెహ్రూ నేతృత్వాన్ని దేశానికి పొగడినాడు. బహిరంగసభలలో, ఢిల్లీలో, అంతా వినేటట్లు చెప్పినాడు. ఇదివరకైనా, కేంద్రాన గర్భగుడిలో గుసగుసలు వుండివుంటే, తక్కాలంగా అవి యింటితో మాయమైనవన్నమాటే.

నెహ్రూ పక్షం అనేది లేకపోవడమే నెహ్రూను దేశ నాయకుణ్ణి చేసింది. అట్లే సాగింతామని నెహ్రూ సంకల్పం. పరిస్థితి అనుకూలంగా అడుగు వేస్తూవుంటే, అట్లాయి కారణం లేదు.

◆　◆　◆

మొరార్జీభాయి మనకేమి తెచ్చినాడు? ఇంకా తెలియదు. ఐసెన్‌హోవర్ వచ్చి మాట్లాడివెళ్లిన తర్వాతగాని తెలియదు.

ఒక సంగతి స్పష్టం. మనకు సాయపడే వారంతా (అమెరికాతోసహా) తనకుమాలిన ధర్మం ఎవరూ చేయదలచుకోలేదు. అందువల్ల, మనకిష్టమైతేనే వారి సాయాన్ని పొందవచ్చును.

వారిదబ్బుతో వారివద్ద వస్తువులు కొనేట్లుంటే అందరు అంతో-ఇంతో సాయంచేసేట్లున్నారు. వ్యాపారసరళి. ఇక రాజకీయాలంటారా? అవి ప్రస్తుతం పట్టింపుగా లేవు.

కాని సాధారణంగా యెవరి సాయం మన

—కొరవ 12-వ పేజీలో

# "దిల్ దేకే దేఖియే"



ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన పదివేల సహకార వ్యవసాయ సంఘాలకు ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం గావించారు.
("శంకర్స్ వీక్లీ" నుండి)

# లఘు విమర్శలు ...

అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులుగ శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఎన్నుకోబడడం ఖాయమని వార్త.

కాంగ్రెస్ అంత్యఘడియలుగూడా శరవేగంతో సమీపిస్తున్నవని రాజకీయజ్ఞుల వ్యాఖ్య!

◆　◆　◆

భూపరిమితిని కమ్యూనిస్టులుతప్ప యింకెవ్వరూ కోరడంలేదని రివిన్యూ మంత్రి శ్రీ రంగారెడ్డిగారు ప్రకటించారు.

వీరు సంజీవరెడ్డిగారి మంత్రివర్గంలో లేకుంటే, వారిని అభివృద్ధి నిరోధకమైన స్వతంత్రపార్టీవాడికింద అల్లూరు పక్యనారా రాణరాజా ప్రభృతులు జమకట్టివుండురు.

◆　◆　◆

గిద్దలూరు సమితిలో కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో కాంగ్రెస్ ఎగువ శాసనసభ్యుని ఓటమి అని దినపత్రిక వార్త. ఇందులో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షునికి ఒకరుకిస్తుడు, ఇంకొకడు బావమరిది అనిగూడా ఆ పత్రిక వికదీకరణ.

ఎవరుగెల్చినా కాంగ్రెసే కాబట్టి, పిడకల్లి ప్రకటించి వుందరు!

◆　◆　◆

మూసాలున్న హైస్కూలు విద్యార్థులను వెంటనే తీసివేయుమని వుత్తర్వు జేశాడట మలయా విద్యామంత్రి; కళాశాలలలో విద్యార్థినీ విద్యార్థులు మాట్లాడుకోగూడదని శాసించాడు పాకిస్థాన్ నియంత.

ఇలాంటి నిర్బంధాలేవీ విధించని మన విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు సహృదయతను అభినందించక తప్పదు!

◆　◆　◆

'ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి జనసంఘ మునిసిపల్ వైస్‌ఛేర్మన్'—గూడూరు జనసంఘంవారి ప్రెస్ బులిటిన్.

వారు పౌరసమితి చేసుతో ఎన్నికైనారని అందరకూ తెలిసినవిషయం.

◆　◆　◆

కాంగ్రెస్ సంస్థలో పి. వి. జి. రాజు ప్రవేశం.

ఇదివరకెన్నడూ లేనంత ఓ త్రిడితో విజయ

—కొరవ 12 వ పేజీలో

UTILITY
HIGH CLASS MODERN STEEL FURNITURE
FOR HOSPITALS, HOMES, OFFICES, CLUBS, HOTELS
AGENTS
B. SHANKERLAL & CO. PRIVATE LTD.
SALES & SHOWROOM
ABID ROAD, HYDERABAD. (PHONE: 4473)
UTILITY METAL WORKS
INDUSTRIAL ESTATE HYDERABAD (PHONE: 34340)



Stockists for:- Nellore Dist., & Madras City
M/s C. V. Krishna Reddy, Subedarpet Road - Nellore. 41, Sarangapani St., - Madras-17.

